రంగారెడ్డి జిల్లా మాదాపూర్‌లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు చేపట్టగా.. వాటిని హైడ్రా కూల్చివేసింది. శేరిలింగంపల్లి మండలం కానమెట్ విలేజ్ పరిధిలోని మొండికుంట చెరువు, పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో ఆక్రమ నిర్మాణాలను గురువారం హైడ్రా అధికారుల ఆధ్వర్యంలో తొలగించారు. హైడ్రా కాపాడిన 11 ఎకరాల ప్రభుత్వ భూమి విలువ సుమారు రూ.2,200 కోట్లు ఉంటుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్వే నెం. 53 లోని మొండికుంట, సర్వే నెం. 55 లోని ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేశారని హైడ్రా ప్రజావాణిలో స్థానికులు ఫిర్యాదు చేశారు. దాంతో కమిషనర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, జిహెచ్‌ఎంసి అధికారులతో కలిసి హైడ్రా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. దాదాపు 11 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురయినట్టు గుర్తించింది. చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఆలయాన్ని హద్దుగా చూపించి కబ్జాదారులు ఆక్రమణలకు పాల్పడినట్టు నిర్ధారించారు. ఆలయం హద్దుగా ఉన్న ఆ భూమిలో తాత్కాలికంగా 30కి పైగా షెడ్లను ఏర్పాటు చేసి, వాటిని కిరాయికి ఇచ్చి నెలకు లక్షల్లో అద్దె వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్టు అధికారులు గుర్తించారు. దాంతో గురువారం ఉదయం సదరు భూమిలో ఉన్న షెడ్లను పూర్తిగా తొలగించి, ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారు. 11 ఎకరాల భూమి విలువ సుమారు రూ.2,200 కోట్లు ఉంటుందని అధికారుల అంచనా. ఇదిలా ఉంటే గతంలో మండికుంట చెరువు సుందరీకరణ పనులు చేపట్టగా.. దీనిపై కొంతమంది ప్రయివేట్ వ్యక్తులు కోర్టుకు వెళ్లడంతో పనులు నిలిచిపోయాయి.


IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE AT NELAMANGALA
EX. No. 71/2024

BETWEEN: Sri. B. Prakash ...Decree holder
AND: Smt. Sadineni Kavitha and another ...Judgment debtor

NOTICE TO THE JUDGMENT DEBTORS NO. 1 AND 2 AT THE FOLLOWING ADDRESS

1. Smt. Sadineni Kavitha, D/o Srinivasa Rao, aged about 35 years, R/at No.67, 1st Floor, West of Chord Road, Mahalakshmipuram, Bengaluru- 560 086.
2. Sri Nadendla Shivakoteswara Rao, S/o Srinivasulu, aged about 45 years, R/at No.48-448/2, Ganesh Nagar, Chintal, Hyderabad, Telangana

WHEREAS, the Decree holder has filed the above petition as against the judgment debtors 1 & 2 for the following reliefs such as:
a. Directing the Judgment Debtors to execute the Registered Sale Deeds in favour of the Decree Holder or his Assignee in respect of the Decree Schedule Properties by receiving the Balance Sale Consideration of Rs 1,27,000 (Rupees One Lakh twenty thousand only).
b. Failing which, this Hon'ble Court may be pleased to appoint an Officer to execute the sale deed on behalf of the JDRs, in favour of the DHR or his assignee and permit the DHR to recover cost of same.
c. Issue Delivery Warrant, directing the JDRS to hand over vacant physical possession of the decree suit schedule properties.
d. In the event, JDRs fail to deliver possession, direct the Bailiff to deliver possession.
e. Attachment and sale of both movables and immovables belonging to the JDRS.
You are hereby noticed to appear in this Court in person or by a Pleader on 16/04/2026 at 11.00 A.M to answer the same, failing which proceedings will be disposed off ex-parte.

SCHEDULE
ITEM No.1: Site No. 125, 126 and 127 formed on the land bearing Khata No.188 of Honnasandra Village, Kasaba Hobli, Nelamangala Taluk, Bangalore Rural District, as set out in the Layout Plan sanctioned by Yantaganahalli Village Panchayath, measuring East to West 35 feet +35 feet + 21 feet/2 and North to South 90 feet, totally measuring 2520 Sft., and bounded on the: East by: Road, West by: Private Property, North by: Site No.124; and South by: Site No. 128.
ITEM No.2: Site No.129C formed on the land bearing Khata No.188 of Honnasandra Village, Kasaba Hobli, Nelamangala Taluk, Bangalore Rural District, as set out in the Layout Plan sanctioned by Yantaganahalli Village Panchayath, measuring East to West 45 feet + 58 feet/2 and North to South 37 feet + 30 feet/2, totally measuring 1725 Sft., and bounded on the: East by: Private Property, West by: Road, North by: Site No.129; and South by: Road.
ITEM NO.3: Site Nos.78,78A,78B,78C, 79, 79A, 79B, and 79C formed on the land bearing Khata No.188 of Honnasandra Village, Kasaba Hobli, Nelamangala Taluk, Bangalore Rural District, as set out in the Layout Plan sanctioned by Yantaganahalli Village Panchayath, measuring East to West 80 feet and North and South 120 feet, totally measuring 9600 Sft., and bounded on the: East by: Road, West by: Road, North by: Site No.77 & 80; and, South by: C.A. Site.
ITEM NO.4: Site Nos 85, 86, 87, 88, 89, 90, 91 and 92 formed on the land bearing Khata No.188 of Honnasandra Village, Kasaba Hobli, Nelamangala Taluk, Bangalore Rural District, as set out in the Layout Plan sanctioned by Yantaganahalli Village Panchayath, measuring East to West 80 feet + 81 feet/2 and North to South 67 feet + 180 feet/2, totally measuring 9941 Sft., and bounded on the: East by: Road, West by: Road, North by: Site No.84 & 93; and South by: Private Property.
Given under my hand, signature and seal of this Hon'ble Court on this 07/02/2026.
By Order of the Court, Sheristedar, Court of Senior Civil Judge & JMFC Court, Nelamangala
Advocate for Decree Holder:
Sri. V.B. Shivakumar,
M/s. VBS Law Inc,
No. 230, 1st Floor, 4th Main, Chamarajpet, Bengaluru- 560 018



IN THE COURT OF THE HON'BLE XITH ADDITIONAL DISTRICT JUDGE :: TENALI
E.A.NO. 52/2025 in E.A.No. 23/2020 in E.P.NO.11/2018 in PLC No. 360/2017

Between:
Aremanda Rami Reddy
S/o. Suryanarayana Reddy
R/o. Kothapet, Tenali
Guntur District ... Petitioner/D.Hr.
Vs.
1. Avuthu Rami Reddy (Died)
2. Aremanda Yugandhar Reddy
3. Avuthu Basavamma W/o. Late Avuthu Rami Reddy
4. Avuthu Srinivasa Reddy, S/o. Late Avuthu Rami Reddy
5. Gudibandi Uma Devi, D/o. Late Avuthu Rami Reddy
6. Konda Usha W/o. Rami Reddy, D/o. Late Avuthu Rami Reddy
3 to 6 R/o. Flat No. C1, Srinagar Colony, GVR Towers, Towards Satya Sai Nigamagamam, Hyderabad, Telangana State .... Respondents/ Proposed L.Rs. of deceased 1st Respondent.

U/O, 22, Rule 3 and 4 and order 6, rule 17 and 151 of C.P.C. and Sec. 73 (1)(c) and 151of C.P.C. Notice

పై ఇ.పి., ఇ.ఏ. నెంబరున 1వ రెస్పాండెంట్ / జెడిఆర్ తాలూకు స్థిరాస్తి పై కోర్టులో వేలం జరుపబడి, సదరు ఇ.పి.లో పై 2వ రెస్పాండెంట్‌కు రావలసిన బాకీ పైకము పోను మిగతా వున్న బ్యాలెన్స్ పైకమునకు పిటీషనరు రేటబుల్స్ ఇ.ఏ. నెం. 23/2020 దాఖలు చేసుకొని, పెండింగులో వుండగా 1వ రెస్పాండెంటు చనిపోయినందున, సదరు పిటిషనరు ఇ.ఏ. 52/2025 దాఖలు చేసుకొని, మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపిననూ మీరు అన్ క్లెయిమ్ చేయుచున్నందున ఈ పేపరు ద్వారా మీకు ఈ నోటీసు పంపించుకొనటమైనది. మీరు పై కోర్టులో తేది 25-02-2026న స్వయముగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపకోవలసినది. లేనియెడలమీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము//
వాయిదా: 25-02-2026

ఇట్లు,
దిండు శ్రీనివాస్,
పిటీషనరు తరుపు న్యాయవాది,
తెనాలి, గుంటూరు జిల్లా
సెల్ నెం. 9849229704


## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు వెయిటేజీ మార్కులు కలపాలి

- సిఎస్‌కు టిఎస్ యుటిఎఫ్ వినతిపత్రం

హైదరాబాద్ బ్యూరో : సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్‌లో వెయిటేజ్ మార్కులు కలపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావును టిఎస్‌యుటిఎఫ్ కోరింది. ఈ మేరకు గురువారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి వినతిపత్రం సమర్పించారు. టెట్‌లో అర్హత మార్కులను జనరల్, బిసి క్యాటగిరీ అభ్యర్థులకు 40 శాతానికి, ఎస్‌సి, ఎస్‌టిలకు 30 శాతానికి తగ్గించాలని, లేదా ఇన్ సర్వీస్ టీచర్లకు సర్వీసును బట్టి ఐదు నుంచి 20 వరకు వెయిటేజీ మార్కులు కలపాలని ఆయన కోరారు. ప్రధానంగా బయోలాజికల్ సైన్స్, భాషోపాధ్యాయులు సబ్జక్టుకు సంబంధం లేకుండా సిలబస్‌లో ప్రశ్నలు ఎదుర్కోవలసి వచ్చిందని ఆయన తెలిపారు. వయసు, ప్రిపరేషన్ తదితర ప్రతికూలతల కారణంగా ఉత్తీర్ణతా శాతం తక్కువగా ఉందని, వారికి ఉపశమనం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని రవి కోరారు. సానుకూలంగా స్పందించిన సిఎస్ విద్యాశాఖ కార్యదర్శితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చినట్టు చావ రవి వెల్లడించారు.

## గురుకుల విద్యార్థులకు అన్నం పెట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గురుకుల విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు విమర్శించారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం, జూకల్ శివారులో ఉన్న ఎస్‌టి ఆశ్రమ పాఠశాలలో భోజనం సరిగ్గా పెట్టడం లేదంటూ విద్యార్థులు ఆగ్రహంతో హైవేపై అన్నం ప్లేట్లు పడేసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడం సిగ్గుచేటని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో దాదాపు వందకు పైగా విద్యార్థులు వివిధ కారణాలతో మరణించినా, కల్తీ ఆహారం తిని ఆస్పత్రుల పాలైనా సిఎం రేవంత్‌రెడ్డికి కనీసం సమీక్ష నిర్వహించాలనే ఆలోచన రావడం లేదని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ గురుకులాల్లో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో యూనిఫారాలు అందించకపోవడంతో, గతేడాది ఇచ్చిన వాటితోనే పాఠశాలలకు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.కోట్ల ప్రజా ధనంతో అమెరికాలోని హార్వర్డ్ వర్సిటీ సర్టిఫికెట్ కొనుక్కున్న రేవంత్ రెడ్డి పేద విద్యార్థులు చదువుకునే గురుకులాల్లో కనీసం అన్నం పెట్టని పరిస్థితిలో ఉండడం అత్యంత బాధాకరమని తెలిపారు. ప్రభుత్వ బడులను గాలికి వదిలేసి కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.


PRAJAY

Prajay Engineers Syndicate Ltd.
CIN:L45200TG1994PLC017384
Regd. Office: 1-10-63 & 64, 5th Floor, Prajay Coroporate House, Chikoti Gardens, Begumpet, Hyderabad, Telangana 500016, India, Phone : 04066285566, Email : pesl.cs@prajayengineers.com, investorrelations@prajayengineers.com
website: www.prajayengineers.com

STATEMENT OF STANDALONE AND CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 31-12-2025

(Rs. in Lakhs)

| S. No. | Particulars | Standalone | | | Consolidated | | |
|---|---|---|---|---|---|---|---|
| | | For the Quarter ended | Preceeding 3 Months ended | Year to date figures for the current period ended | For the Quarter ended | Preceeding 3 months ended | Year to date figures for the current period ended |
| | | 31.12.2025 | 30.09.2025 | 31.12.2025 | 31.12.2025 | 30.09.2025 | 31.12.2025 |
| | | Un-Audited | Un-Audited | Un-Audited | Un-Audited | Un-Audited | Un-Audited |
| 1. | Total Income from Operations | 781.55 | 479.53 | 2,346.94 | 991.64 | 1,002.03 | 3,836.21 |
| 2. | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items) | (123.23) | (631.79) | (956.31) | (70.49) | (617.62) | (978.78) |
| 3. | Net Proft / (Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary items) | (123.23) | (631.79) | (956.31) | (70.49) | (617.62) | (978.78) |
| 4. | Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and / or Extraordinary items) | (154.27) | (661.30) | (1,045.07) | (101.65) | (647.15) | (1,068.68) |
| 5. | Total Comprehensive income for the period [Comprising profit / (loss) for the period (after tax) and other Comprehensive income after tax)] | (154.47) | (661.34) | (1,046.07) | (101.85) | (647.19) | (1,068.91) |
| 6. | Paid up equity Share Capital (face value of Rs. 10/- each, fully paid ) | 6993.58 | 6993.58 | 6993.58 | 6993.58 | 6993.58 | 6993.58 |
| 7. | Earnings Per Share (of Rs. 10/- each) In Rs. (Not Annualised) | | | | | | |
| | 1. Basic (Rs.) | (0.23) | (0.95) | (0.53) | (0.15) | (0.93) | (1.53) |
| | 2. Diluted (Rs.) | (0.23) | (0.95) | (0.53) | (0.15) | (0.93) | (1.53) |

Notes: The above is an extract of the detailed format of Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the said Results is available on the Stock Exchanges websites at www.bseindia.com, www.nseindia.com, and also on the Company's website www.prajayengineers.com. The above financials have been reviewed and recommended by the Audit Committee and have been approved and taken on record by the Board of Directors at its meeting held on 12-02-2026. The Limited Review as required under Regulation 33 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015 has been completed by the Statutory Auditors of the Company.

For Prajay Engineers Syndicate Limited
Sd/-
D. Vijaysen Reddy
(Chairman and Managing Director)
DIN:00291185

Place: Hyderabad
Date: 12.02.2026



ZAGGLE PREPAID OCEAN SERVICES LIMITED
CIN: L65999TG2011PLC074795
Regd Off: 15th Floor,Western Block, Vamsiram - Suvarna Durga Tech Park, Nanakramguda Village, Serilingampally Mandal, GHMC Serilingampally Circle, Ranga Reddy, Telangana, 500032.
email id: accounts.hyd@zaggle.in

స్వతంత్ర మరియు ఏకీకృత అన్‌ఆడిట్ ఆర్థిక ఫలితాలు త్రైమాసికంలో జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ (కంపెనీ) మరియు తొమ్మిది నెలలు డిసెంబర్ 31, 2025తో ముగిశాయి.

ఫిబ్రవరి 12, 2026న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డు కంపెనీ యొక్క స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ అన్ ఆడిటెడ్ ఫైనాన్షియల్ ఫలితాలను డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆమోదించింది పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు జారీ చేసిన పరిమిత సమీక్ష నివేదికలతో పాటు కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు కంపెనీ వెబ్‌సైట్‌లో https://ir.zaggle.in/లో అందుబాటులో ఉన్నారు ఆర్థికాంశాలు/ మరియు క్రింద ఇచ్చిన క్విక్ రెస్పాన్స్ (క్యూఆర్) కోడ్‌ని స్కాన్ చేయడం ద్వారా కూడా యాక్సెస్ చేయవచ్చు

ప్రదేశం : హైదరాబాద్
తేది: ఫిబ్రవరి 12, 2026

బోర్డు ఆర్డర్ ద్వారా
జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్
పరిమితం చేయబడింది
సం/-
రాజ్ పి నారాయణం
కార్యానిర్వాహక ఛైర్మెన్
డిఐఎన్: 00410032

## మూగజీవాలకు కార్పొరేట్ వైద్యం

### హైదరాబాద్‌లో 'ఆల్‌పెట్స్' క్లినిక్ ప్రారంభం

**ప్రజాశక్తి - హైదరాబాద్ :** పెంపుడు జంతువుల ఆరోగ్య సంరక్షణ సేవలను అందించే ఆల్‌పెట్స్ సంస్థ తన భారీ ఫ్లాగ్‌షిప్ కేంద్రం 'క్లినిక్ అండ్ బియాండ్'ను బంజారా హిల్స్‌లో ఏర్పాటు చేసింది. దీనిని గురువారం ప్రముఖ నటుడు జగపతి బాబు లాంచనంగా ప్రారంభించారు. పెంపుడు జంతువులకు ఆధునిక వైద్యం అందించాల్సిన అవసరం నేడు ఎంతో ఉందని, ఆ దిశగా ఆల్‌పెట్స్ వేస్తున్న అడుగులు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో 15 వేలకు పైగా మూగజీవాలకు తాము సేవలందించామని ఆ సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ జస్లీన్ కౌర్, సహ వ్యవస్థాపకుడు ఎం. తిరుమలై తెలిపారు. త్వరలోనే దేశవ్యాప్తంగా టైర్-2, టైర్-3 నగరాలకు కూడా తమ సేవలను విస్తరించనున్నామన్నారు.

## 15న సేవాలాల్ జయంతి

- రూ.2 కోట్లు మంజూరు

**ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో**

సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఈ నెల 15న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లంబాడీ గిరిజన సాంప్రదాయ పద్ధతి ప్రకారం సంత్ సేవాలాల్ ఆరాధన కార్యక్రమాలు, గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ఈ నెల 15 నుంచి 21 వరకు అన్ని జిల్లాల్లోని శాసనసభా నియోజకవర్గాలలో జరుగనున్న ఉత్సవాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. రెండు కోట్లు మంజూరు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

## 12 వేల మంది పోలీసులతో భద్రత

- డిజిపి శివధర్‌రెడ్డి

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కోసం 12వేల మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాటు చేసినట్టు డిజిపి శివధర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 123 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భద్రతను ఏర్పాటు చేసినట్లు డిజిపి పేర్కొన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం 12 వేల మంది పోలీసు బలగాలతో పాటు సాయుధ బలగాలు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ నిరంతరం పహారా కాస్తాయని, అదనపు భద్రత కోసం ప్రతి కౌంటింగ్ కేంద్రాన్ని సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచామని తెలిపారు. వెబ్ కాస్టింగ్ విధానం ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను తన కార్యాలయ కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తామని వివరించారు. లెక్కింపు కేంద్రాలకు వచ్చే మార్గాలను కఠినంగా నియంత్రిస్తున్నామని.. పాస్‌లు ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఏదైనా అల్లర్లు లేదా అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా కౌంటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. కౌంటింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## జగ్గారెడ్డిపై కేసు

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

కాంగ్రెస్ సీనియర్ నేత, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎన్నికల అధికారుల విధులకు ఆటంకం కలిగించారని ఎఫ్‌టీఎస్ టీమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌లో 223, 351, 352, 132, 329 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దీనిపై జగ్గారెడ్డి స్పందించారు. "సంగారెడ్డిలో దొంగ ఓట్లను అడ్డుకున్న కాంగ్రెస్ నేతపై సిఐ చేయిచేసుకున్నారు. మా నేతను కొట్టినందుకు సిఐని తిట్టాల్సి వచ్చింది. సిఐ శివకుమార్ బిఆర్ ఎస్ అభ్యర్థికి సహకరించారు. ఎన్నికల నిబంధ నల ను ఎవరు ఉల్లంఘించినా చర్యలు ఉండాలి. నిన్న జరిగిన ఘటనలో తప్పు ఎవరిదనేది న్యాయస్థానంలో తేలుతుంది" అని అన్నారు.

## ఉగాదికి టిమ్స్ ఆస్పత్రి ప్రారంభం!

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రి ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఉగాది పండుగ రోజున ఈ ఆసుపత్రిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోగా సివిల్ పనులు, ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేసి, వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో.. సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రి పనుల పురోగతి, డాక్టర్లు, సిబ్బంది నియామకంపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డిఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టిజిఎంఎస్ఐడిసి ఎండీ ఫణీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఓపీ రూమ్‌లు, డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు.



# 15 రోజుల్లో ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం

- హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశంలో నిర్ణయం

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

మరో పదిహేను రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమక్షంలో ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని (ఇహెచ్‌ఎస్) ప్రారంభించాలని ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశం నిర్ణయించింది. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఆ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ.ఆనంద్, మహేశ్ దత్ ఎక్కా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తులతో పాటు పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ ఉద్యోగుల నూతన హెల్త్ స్కీమ్‌కు ఉద్యోగుల తరపున తమ బేసిక్ సాలరీలో 1.5 శాతం మొత్తాన్ని, ప్రభుత్వం తరపున కూడా 1.5 శాతం కేటాయించాలన్న ప్రతిపాదనను ఈ సమావేశంలో అంగీకరించారు. ఈ హెల్త్ స్కీమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను మరికొద్ది రోజుల్లో ఖరారు చేసి, ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లచే ప్రకటింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ఉద్యోగ సంఘాల నాయకులకు సూచించారు.

ఈ సందర్భంగా ఈ నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం వివరాలను క్రిస్టీనా చొంగ్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో లక్షా 44 వేల మంది పెన్షనర్లు, రెగ్యులర్ ఉద్యోగులు ఉండగా, 12.84 లక్షల మంది డిపెండెంట్లు ఉన్నారని తెలిపారు. ఈ ఉద్యోగులు, పెన్షనర్లలో నాలుగవ తరగతి ఉద్యోగులు, నాన్ గెజిటెడ్, గెజిటెడ్, పెన్షనర్లు తమ బేసిక్-పేలో 1.5 శాతం మొత్తాన్ని చెల్లిస్తే సంవత్సరానికి రూ.528 కోట్లు జమ అవుతాయనీ, అంతే మొత్తాన్ని ప్రభుత్వం తన వాటాగా ఇస్తుందని పేర్కొన్నారు. ఈ ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుంచి ఇద్దరు సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరిని ఈ ట్రస్టు సి.ఈ.ఓగా నియమిస్తారు.

ఉద్యోగులకు ఉత్తమమైన వైద్య సదుపాయాలను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమనీ, ప్రస్తుతం ప్రతిపాదించిన నూతన హెల్త్ స్కీమ్ ఒక ముందడుగు అని చెప్పారు. రానున్న కాలంలో ఈ పథకంలో మార్పులు, చేర్పులపై ట్రస్ట్ సమావేశంలో నిర్ణయిస్తారని తెలిపారు. మరికొన్ని రోజుల్లోనే దీనికి సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించనున్నట్టు తెలిపారు.

ఈ సమావేశంలో టిఎన్‌జిఒ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టిజిఒ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, తెలంగాణ సెక్రెటేరియేట్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ దేవేందర్, పీఆర్‌టీయూకు చెందిన దామోదర్ రెడ్డి, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, తెలంగాణ రిటైర్డ్ అధికారుల సంఘం జేఏసీ అధ్యక్షులు లక్ష్మయ్య, మహిళా అధ్యక్షురాలు ఉమా దేవి, తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి చెందిన నాగాంబ, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్, ప్రధాన కార్యదర్శి సాయి కుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మోహన్ నారాయణ, కార్యదర్శి నర్స రాజు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**స్వతంత్ర ట్రస్ట్‌చే నిర్వహణ- టిఎస్‌యుటిఎఫ్**

ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పాల్గొని పలు సూచనలు చేశారు.

ట్రస్ట్ స్వతంత్ర నిర్వహణలో ఉండాలనీ, నేరుగా రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో కొనసాగాలని కోరారు. ఉద్యోగుల వేతనాల స్థాయిని బట్టి వారి వాటా రూ.250 నుంచి రూ.1,000కి మించకుండా చూడాలని సూచించారు. దీర్ఘకాలిక రోగాలు, ప్రాణాపాయస్థితిలోకి నెట్టే వ్యాధుల విషయంలో ప్రత్యేక కేసుల్లో కవరేజీని పెంచేందుకు అవకాశముండాలని అభిప్రాయపడ్డారు. మోడల్ స్కూల్స్, అన్ని రకాల గురుకులాలు, కేజీబీవీలు, యుఆర్‌ఎస్ , సమగ్ర శిక్ష ఉద్యోగులతో సహా అన్ని క్యాటగిరీల ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు ఈ స్కీంను వర్తింపజేయాలని సూచించారు. ఈ స్కీం వర్తించే ఆస్పత్రులు, కవరయ్యే ప్రొసీజర్ల వివరాలను పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అన్ని ఎంప్యానల్డ్ ఆస్పత్రుల్లో అవుట్ పేషెంట్ చికిత్సకు అవకాశం కల్పించాలనీ, సరిహద్దు జిల్లాల్లో ఉన్న లబ్దిదారులు అత్యవసర పరిస్థితిలో ఇతర రాష్ట్రాల్లో చికిత్స పొందేందుకు వీలుండాలని పేర్కొన్నారు.

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు -టీజీవోస్**

రాబోయే 15 రోజుల్లో ఉద్యోగుల కోసం హెల్త్ స్కీంను అమలు చేయాలని నిర్ణయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. సమావేశం అనంతరం ఆ అసోసియేషన్ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మీడియా సమావేశంలో మాట్లాడారు. వైద్య సేవల కోసం అర్హత కలిగిన 515 ఆస్పత్రులను గుర్తించినట్టు తెలిపారు. ప్రస్తుతం పోలీస్ శాఖకు ఆరోగ్య భద్రత స్కీం కింద, ఎక్సైజ్ శాఖకు సహాయత స్కీం కింద ఆరోగ్య పథకాలు అమల్లో ఉన్నాయనీ, భవిష్యత్తులో ఆ శాఖల ఉద్యోగులను కూడా ఈహెచ్‌ఎస్ పథకంలో చేర్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు.

**మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు వర్తింపజేయాలి -తరాల జగదీష్**

ఈహెచ్‌ఎస్ ను మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని పిఎంటిఎ టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. " ప్రభుత్వ రంగ సంస్థలు, మోడల్ స్కూల్స్, గురుకులాల సిబ్బందికి పథకం ప్రారంభమైన తర్వాత ట్రస్టులో తీర్మానం చేసి వర్తింపజేస్తారు" అని నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

**నగదురహిత వైద్యం అందించాలి - టిఎస్‌పిటిఎ**

ఉద్యోగుల వాటాతో నిమిత్తం లేకుండా పూర్తిగా నగదు రహిత వైద్యం అందించాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టిఎస్‌పిటిఎ) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ షౌకత్ అలీ, ఆర్.రోహిత్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగుల వాటాతో స్కీం అమలు చేసేందుకైతే 12 సంవత్సరాలు ఎందుకు ఎదురు చూడవలసి వచ్చిందని వారు ప్రశ్నించారు.

# జిల్లాలకు నుమాయిష్

- మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

దేశ వ్యాప్తంగా ఖ్యాతి గడించిన నాంపల్లి నుమాయిష్ కేవలం ఒక వ్యాపార ప్రదర్శన మాత్రమే కాదని, అది మన రాష్ట్ర వాణిజ్య, సాంస్కృతిక వికాసానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జిల్లాలకు కూడా నుమాయిష్‌ను విస్తరించాలని కోరారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడారు. ఈ ప్రదర్శనకు ఇప్పటి వరకు 20 లక్షలకు పైగా సందర్శకులు వచ్చారని, ఇది హైదరాబాద్‌పై ప్రజలకు ఉన్న మక్కువను, నుమాయిష్‌పై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోందని అన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల చిన్న, మధ్య తరగతికి చెందిన వ్యాపారులు ఉత్పత్తి చేసిన వస్తువులను విక్రయించుకునేందుకు మన నుమాయిష్ వేదిక కావడం సంతోషకరంగా ఉందన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాలకు ఎగ్జిబిషన్‌ను విస్తరించాలని సూచించారు. 1938లో స్థాపించిన ఈ నుమాయిష్ అనాడు 100 స్టాళ్లతో మొదలై, నేడు 1050 స్టాళ్లకు చేరడం మన పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని తెలిపారు. వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదగడంలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు.



చార్మినార్, గోల్కొండ, బిర్యానీ తరహాలోనే 'నుమాయిష్' హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌లో అంతర్భాగమైందని అన్నారు. ఇది భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పే వేదిక అని, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న ఉత్పత్తులు ఇక్కడ కొలువుదీరడం వల్ల ఇది ఒక 'మినీ ఇండియా'ను తలపిస్తోందని చెప్పారు. మన గంగా-జమునా తెహజీబ్‌కు ఇది నిలువుటద్దమని అన్నారు. అలాగే వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయాన్ని తిరిగి సమాజానికి అందించడం గొప్ప విషయం అన్నారు. ముఖ్యంగా 19 విద్యా సంస్థలను నడుపుతూ, 30 వేల మంది విద్యార్థులకు, అందులోనూ మహిళా విద్యకు పెద్దపీట వేయడం ఎగ్జిబిషన్ సొసైటీ చేస్తున్న అద్భుతమైన కృషికి నిదర్శనమని తెలిపారు. నుమాయిష్ ద్వారా వచ్చిన ప్రతి రూపాయిని నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు వినియోగించడం అభినందనీయమన్నారు. 86వ నుమాయిష్ మరింత విజయవంతంగా, అద్భుతంగా జరగాలని ఆకాంక్షించారు. నుమాయిష్‌లో సందర్శకులకు ఉత్తమ సేవలను అందించిన స్టాల్ నిర్వాహకులు, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, ఆర్అండ్‌బి, ఇతర శాఖల అధికారులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సుఖేష్ రెడ్డి, సెక్రటరీ బీఎన్. రాజేశ్వర్, ట్రెజరర్ ఎన్.సంజీవ్ కుమార్, జాయింట్ సెక్రటరీ టి. చంద్రశేఖర్, ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ అడ్వైజర్ పి. హరినాథ్ రెడ్డి, కన్వీనర్ బి.అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు ఫ్రెస్టేషన్ పెరిగిపోతోంది

- కాంగ్రెస్ గూండాల దాడిలో క్షతగాత్రులకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

**ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఫ్రెస్టేషన్ పెరిగిపోతోందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో కాంగ్రెస్ గుండాల దాడిలో గాయపడి నల్లగొండలోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ కార్యకర్తలు జమీల్, మస్తాన్‌ను ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, యువ నేత నల్లమోతు సిద్దార్థ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డితో కలిసి గురువారం ఆయన పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి, జూలకంటి మాట్లాడుతూ.. మిర్యాలగూడలో కాంగ్రెస్ తప్పిదాలను కప్పి పుచ్చుకునేందుకు భౌతిక దాడులకు పాల్పడ్డారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట ఇలా చాలా చోట్ల దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని తెలిపారు. ఎన్నికల్లో పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలుగా మారారని, జిల్లా పోలీస్ అధికారులు నిస్సహాయులుగా మారారని ఆరోపించారు. ఎన్నికల సంఘం కూడా తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ బ్రాంచ్‌గా మారిందని, ఇతర పార్టీల ఫిర్యాదులపై స్పందించడం లేదని విమర్శించారు. ప్రతిచోటా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎన్నికల బూత్‌లు అక్రమించే ప్రయత్నం చేస్తే ఎన్నికల అధికారులకు కనీసం పట్టింపు లేదన్నారు. మిర్యాలగూడలో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్‌కు ఇవే చివరి ఎన్నికలు కాబట్టి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పతనం మొదలైంది అనే దానికి భౌతిక దాడులే నిదర్శనమని తెలిపారు.

# అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

- అధికారులకు సిఎస్ రామకృష్ణారావు ఆదేశం
- సిగాచి ఘటనలో పరిహారం చెల్లింపుపై ఆరా

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**



భారీ పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణరావు అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై నిబంధనలు సిద్ధం చేయాలని సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటనపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించడానికి ఉమ్మడి బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్‌లో (డాష్ బోర్డ్) పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశముంటుందని అన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు, ఆడిట్, కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, ఫైర్ సర్వీస్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్‌సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బిసిల జీవన ప్రమాణాలు పెంచేలా బడ్జెట్ కేటాయింపు

- విజన్-2047కు అనుగుణంగా రవాణా, ఆర్‌టిసి కార్యాచరణ
- మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో బిసి జీవన ప్రమాణాలు పెరిగేలా బడ్జెట్ కేటాయింపులు చేస్తామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం 2047 లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. గురువారం 2025-26 బడ్జెట్‌లో కేటాయింపులు, విడుదలైన నిధులు, చేసిన ఖర్చులు ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాలపై మంత్రి ఉన్నతాధికారులతో వేర్వేరుగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. బిసి సంక్షేమ శాఖలో 2025-26లో బడ్జెట్ కేటాయింపులు నిధుల విడుదల, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, బిసి హాస్టల్ నిర్వహణ, స్టడీ సర్కిళ్లలో శిక్షణ, బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంటు, కళ్యాణలక్ష్మి, రజక, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్, కాటమయ్య రక్షణ కవచాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం నడుస్తున్న పథకాలకు నిధుల విడుదలలో ఇబ్బందులుల్లేవనీ, సక్రమంగా లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## అరేపల్లి సమీపంలో పులి జాడలు

- అప్రమత్తమైన అటవీ శాఖ

**ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో**

సిద్ధిపేట జిల్లా అరేపల్లి గ్రామం పరిసరాల్లో పులి సంచారం నేపథ్యంలో అటవీ శాఖ అప్రమత్తమైంది. నిన్న పులి కనిపించిన ప్రాంతానికి వాయువ్య దిశగా సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో తాజా పాదముద్రలు గుర్తించినట్టు అధికారులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా ఉండేలా వెంటనే ట్రాకింగ్ చర్యలను మరింత ముమ్మరం చేశారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 24 గంటల పర్యవేక్షణ కోసం థర్మల్ ఇమేజింగ్ డ్రోన్లను వినియోగిస్తున్నారు. పుణె నుంచి వచ్చిన ప్రత్యేక నిపుణుల బృందం, స్థానిక అటవీ సిబ్బందితో కలిసి గస్తీ నిర్వహిస్తోంది. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తరించి, ప్రజలు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. పులికి ఎలాంటి హాని కలగకుండా సురక్షిత మార్గం కల్పించేందుకు అటవీ శాఖ సమగ్ర చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## ఎన్నికల సిబ్బంది రెమ్యునరేషన్ పెంచాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌కు టిఎస్‌సిపిఎస్ఇయు వినతి

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నిల్లో విధులు నిర్వహించిన సిబ్బందికి రెమ్యునరేషన్‌ను పెంచాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్‌సిపిఎస్ఇయు) రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదినితోపాటు కార్యదర్శి లింగ్యా నాయక్‌ను టిఎస్‌సిపిఎస్ఇయు రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రావులు కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పీఓ, ఏపీఓతోపాటు పోలింగ్ సిబ్బందికి 2023లో జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం రెమ్యునరేషన్ తక్కువగా ఇవ్వడం సరైంది కాదని తెలిపారు. వాటిని సమీక్ష చేసి, రెండు రోజుల శిక్షణ, రెండు రోజుల పోలింగ్ విధులు చేసిన పిఒలకు రూ.నాలుగు వేలు, అదేవిధంగా ఎపిఒలకు రూ.రెండు వేలు రెమ్యునరేషన్ ఇవ్వాలని కోరారు. ఇకముందు జరిగే ఎన్నికల కేంద్రాల్లో మహిళ ఉద్యోగ, ఉపాధ్యాయిలకు సరైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారని, సంబంధిత శాఖకు సమీక్ష కోసం పంపిస్తామని హామీ ఇచ్చారని వివరించారు.

## సమ్మె విజయవంతంలో బ్యాంకింగ్ సంఘాలు

**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె బ్యాంకింగ్ రంగంలో పెను ప్రభావం చూపిందని బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫీ) ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ నిరసనలో బ్యాంకు అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు. దేశవ్యాప్త సమ్మెను ఘనవిజయం చేసినందుకు దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంక్ ఉద్యోగులను, అధికారులకు బెఫీ అభినందనలు తెలిపింది. ఉన్నతాధికారుల ఒక వర్గం నుండి ఎదురైన బెదిరింపులు, భయాందోళనలు, ఉద్దేశపూర్వక రెచ్చగొట్టే చర్యల మధ్య కూడా, బ్యాంకింగ్ పరిశ్రమలోని సమ్మె శక్తులు ట్రేడ్ యూనియన్ హక్కులను కాపాడుకోవాలనే లోతైన నిబద్ధతతో ధైర్యం, ఐక్యత, క్రమశిక్షణతో దృఢంగా నిలబడ్డాయి. ఐక్యంగా నిలబడినప్పుడు ఏ శక్తీ మన సంకల్పాన్ని బలహీనపరచలేదని నేటి విజయం మరోసారి నిరూపించిందని బెఫీ వెల్లడించింది. ఈ నిరసనలు ప్రభుత్వానికి బలమైన సందేశాన్ని పంపిందని పేర్కొంది.

## ఉద్యమకారులకు న్యాయం చేయని కెసిఆర్

- ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళీ మాట్లాడరెందుకు?
- తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో కవిత

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

పదేండ్లు ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చినప్పటికీ ఉద్యమకారులకు కెసిఆర్ న్యాయం చేయలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షులు కవిత విమర్శించారు. బిఆర్ఎస్ విస్మరించిందంటూ తాను న్యాయం చేస్తానంటూ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులను ఆదుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు పదే పదే మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళి లాంటి వారు మౌనంగా ఎందుకుంటున్నారు? అని ఆమె ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఉద్యమకారుల కోసం మరో ఉద్యమం చేయబోతున్నట్టు ఆమె ప్రకటించారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను మొదలు పెడుతున్నట్టు అసెంబ్లీలో ప్రకటించాలని, వారికిచ్చిన హామీలు రూ.25 వేల పెన్షన్, 250 గజాల స్థలం, అమరవీరుల కుటుంబాల్లో ఒక్కో కుటుంబానికి ఒక ఉద్యోగం, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం వంటివి అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. గురువారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్‌టిసి కల్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో ఆమె మాట్లాడారు. రాంజీగోండు మొదలు కొమురం భీమ్, నిజాం సర్కారుకు వ్యతిరేకంగా ప్రజల తిరుగుబాటు, రజాకార్లు, నాటి ఇండియన్ సైన్యం అణిచివేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు, ముల్కీ రూల్స్, 1995లో వరంగల్‌లో జనశక్తి ఆధ్వర్యంలో వరంగల్ డిక్లరేషన్, మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు నిత్యం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. 2014లో బిఆర్ఎస్ (నాడు టిఆర్ఎస్) అధికారంలోకి వచ్చాక కూడా ఉద్యమకారులకు న్యాయం జరగలేదని తెలిపారు. పైగా తెలంగాణ వ్యతిరేకులకు, సమైక్యవాదులకు పెద్దపీట వేశారని ఆమె ఆరోపించారు.